www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 14 ఆగస్టు 2024 పేజీలు : 4



## గోదావరి జలాలను అన్ని ప్రాంతాలకు అందేలా కృషి చేస్తా..

వైరాలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/వైరా (అక్షరంన్యూస్): వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాంతినగర్ వద్ద ఏర్పాటుచేసిన వ్యవసాయ రైతు సదస్సు సీఎం సభ వేదిక ప్రాంగణాన్ని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు నాయుడు సత్యనారాయణ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ల దుర్గాప్రసాద్ స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్ట్ మూడు పంప్ హౌస్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఉమ్మడి ఖమ్మం

మిగతా2 లో..

## వక్ఫ్ చట్టం అంటే ఏంటి..?






- వక్ఫ్ చట్టానికి సవరణలు ఎందుకు ?
- వక్ఫ్ చట్ట సవరణతో ఒరిగేదేమిటి ?

2లో..

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

వక్ఫ్ చట్టానికి సవరణలు తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త బిల్లును ప్రతిపక్ష పార్టీలన్నీ వ్యతిరేకిస్తున్నారు.ఈ బిల్లును మతపర విషయాల్లో ప్రభుత్వజోక్యంగా,ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ తయారు చేసిన బిల్లు గా ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ముస్లింలు దేవుని పేరుతో ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేసిన చేసిన ఆస్తులను వక్ఫ్ ఆస్తులు అంటారు.డాక్యుమెంటేషన్ పద్ధతి రాక ముందు నుంచే ఈ వక్ఫ్ పద్ధతి అమలులో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇధి దేవుడికు ఇచ్చిన ఆస్తి. వీటిని అమ్మడం కుదరదు. కేవలం ముస్లింల ప్రయోజనం కోసం మాత్రమే ఈ ఆస్తులు ఉపయోగించాలి. విద్యా, కోసం పేద ముస్లింల కోసం,మసీదుల కోసం, శ్మశాన వాటికల కోసం,వసతి గృహాల కోసం ఈ ఆస్తులను వీటి పై వచ్చే ఆదాయాన్ని ఉపయోగిస్తారు. ఇది పెద్ద సంఖ్యలో ముస్లిం సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది.ఈ ఆస్తుల నిర్వహణ కోసం వక్ఫ్ బోర్డు అనే నామినేటెడ్ సభ్యులతో చట్టబద్ధమైన సంస్థ ఉంటుంది.ఈ బోర్డు ప్రతి ఆస్తి కు ఒక వక్ఫ్ సంరక్షణ అధికారిను నియమించి ఆస్తులను కాపాడుతుంది.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా 1954లో ఈ వక్ఫ్ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం తీసుకు వచ్చింది. 1964 చట్టం ప్రకారం సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ దేశం లోని అన్నీ రాష్ట్రాల్లోని వక్ఫ్బోర్డులను పర్యవేక్షిస్తుంది. సలహాలు, సూచనలను అందిస్తుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు కూడ వక్ఫ్ ఆస్తుల నిర్వహణ పై సలహాలు ఇస్తుంటారు. రాష్ట్ర స్థాయి బోర్డులు, తమ పని తీరు, ఆర్థిక లావాదేవీలు, రెవెన్యూ రికార్డులు, ఆస్తుల ఆక్రమణ,వార్షిక ఆదాయం,ఆడిట్ విషయాలను సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కు సమర్పించాలని వక్ఫ్ చట్టం ఆదేశించింది. అయితే ఆ తర్వాత పలుమార్లు.. ప్రభుత్వం ఆ వక్ఫ్ చట్టాన్ని సవరించింది. ఇందులో భాగంగానే 1995లో ఆ తర్వాత 2013 లో ఈ వక్ఫ్ చట్టాన్ని సవరించిన ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా పేదలకు మేలు జరుగుతుందని భావించి వక్ఫ్ బోర్డులకు విశేష అధికారాలను కల్పించారు ఈ వక్ఫ్ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం. ఒక ఆస్తిను వక్ఫ్ ఆస్తి గా గుర్తించే అధికారం వక్ఫ్ బోర్డు కు కల్పించారు.ఒక ఆస్తి ను వక్ఫ్ ను పరిగణించెందుకు చట్టం ప్రకారం ట్రిబ్యూనల్ నిర్ణయమే అంతిమ నిర్ణయం అవుతుంది. పైగా ఈ బోర్డు నిర్ణయాలను ఏ కోర్టుల్లోనూ సవాల్ చేయలేని విధంగా ప్రత్యేక అధికారాలు కల్పించారు.



## కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు విస్తరణకు అనుమతించండి

- కరోనా కాలంలో నిలిచిన ఐదు రైలు సర్వీసులను పునరుద్ధరించండి
- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో భేటీలో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి
- ఉభయ జిల్లాలకు సంబంధించి పలు అంశాల ప్రస్తావన

2లో



అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలను

## పక్కాగా పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రీ స్కూల్ పాఠ్యాంశ సిలబస్ ను కట్టుదిట్టంగా అమలు
- గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

2లో



ఆదివాసి మహిళలు స్వయం శక్తితో

## ఆర్థికంగా ఎదగాలి

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్షరం న్యూస్ : ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటీడీఏ సహకారముతో స్వసక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు

మిగతా2 లో..

శరవేగంగా థర్మల్ పవర్ స్టేషన్ విస్తరణకు

## ఎన్టీపీసీ అడుగులు

- బ్రౌన్ఫీల్డ్ ప్రాజెక్ట్ల ద్వారా థర్మల్ కెపాసిటీని 26 వేల మెగావాట్లకు విస్తరించడానికి ఎన్టిపిసి ప్రణాళిక
- కేంద్ర ప్రభుత్వ ఇంధన ప్రణాళికలో థర్మల్ పవర్కు మళ్లీ పెరిగిన డిమాండ్

వివరాలు 2లో...





## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి


- సీఎం సభాస్థలిలో చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో

# వక్ఫ్ చట్టం అంటే ఏంటి..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దేశంలో 30 వరకు వక్ఫ్ బోర్డులు ఉన్నాయి.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు పరిధి,అధికారాలు, తగ్గిస్తూ,ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతూ చట్టం ప్రవేశ పెట్టడం తో అసలు వివాదం మొదలయ్యింది. పైగా వక్ఫ్ ఆస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయాలని, తద్వారా ఆస్తి ను మదింపు చేయవచ్చని బిల్లు లో పేర్కొన్నారు. ఈ చట్టం అమలు లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్తులను వక్ఫ్ ఆస్తి గా పరిగణించే వీలుండదని, ఆస్తులు ప్రభుత్వానికి సంభందించినవా ? లేక వక్ఫ్ బోర్డు సంభందించినవా? అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని కొత్త బిల్లులో పేర్కొన్నారు. కలెక్టర్ నిర్ణయమే అంతిమ నిర్ణయంగా, రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం తో ప్రభుత్వ ఆస్తి గా గుర్తింపు లభిస్తుంది, ఏదైనా సంబంధిత సమస్యలను రాష్ట్ర హైకోర్టు న్యాయ పోరాటం చేయవచ్చనే ప్రతిపాదన బిల్లు లో ఉంది, వక్ఫ్ బోర్డు లో ప్రభుత్వ జోక్యాన్ని పెంచుకుని వక్ఫ్ బోర్డు ల పై పట్టు సాధించాలనేది ప్రబుత్వ నిర్ణయం. అందుకే ఈ బోర్డు లో సవరణలను ప్రవేశపెడుతోంది. అందుకే ముస్లింలతో పాటు ఇతర మైనారిటీ వర్గాలు కూడ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. అయితే తమిళనాడులోని వక్ఫ్ బోర్డు తాజాగా ఒక గ్రామం మొత్తం తమదేనంటూ ప్రకటించటంతో ఇది తీవ్ర వివాదానికి దారి తీసింది. అందుకు పర్యవసానంగా ప్రబుత్వం వక్ఫ్ బోర్డు అధికారాలను కట్టడి చేస్తూ ఈ బోర్డు లో సవరణ ల తో పాటు ప్రబుత్వ జోక్యన్ని కూడ పెంచింది. ప్రస్తుతం ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు 2024 ను కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణకు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం తో కాంగ్రెస్, సమాజ్ వాదీ, తృణముల్ కాంగ్రెస్, వామపక్షాలు, ఎం.ఐ.ఎం సహా ముస్లిం పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అధికార విపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరగడంతో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ %-% జే.పీ.సీ.కి పంపించాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో అంగీకరించిన కేంద్రం ఈ వక్ఫ్ చట్ట సవరణ బిల్లును జే.పీ.సీ.కి పంపిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఈ బిల్లుపై ఎలాంటి నివేదిక ఇస్తుందో వేచి చూడాల్సిందే. వక్ఫ్ ఆస్తుల విషయంలో అవకతవకలు జరిగినట్లు గా ఎన్నో వార్తలు వచ్చాయి. రాజకీయ నాయకులు,రియల్ ఎస్టేట్ బిల్డర్స్ కూడ వక్ఫ్ ఆస్తులను




ఆక్రమించుకున్నారని,తరచూ వార్తలు వస్తుండేవి ఇందులో నిజం లేక పోలేదు, వక్ఫ్ ను అడ్డం పెట్టుకుని కబ్జా జరిగిన మాటను కాదనలేము,కానీ కొందరి ఆగడాలను అణచి వేయడానికి మొత్తం సామాజిక వర్గాన్ని కంట్రోల్ చేయాలని చూడటం ఏ మాత్రం సమంజసం కాధు, వక్ఫ్ లో సవరణలు అవసరం ఉండవచ్చు, కానీ మొత్తానికి ప్రబుత్వ జోక్యం పెంచుకోవడం అంటే,అది మరో దారి లోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయనేది సమాజ పెద్దల వాదన.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-13 అక్షరం న్యూస్:**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ) , స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలామృతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, అంగన్ వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా (ప్రీ స్కూల్) గా ప్రభుత్వం తీర్చిదిద్దిందని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ప్రీస్కూల్ పాఠ్యాంశాలు సిలబస్ తూచా తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన కరదీపిక ,ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు పాఠ్యాంశాల సిలబస్ బోధన జరగాలని అన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణ ను సూపర్వైజర్లు నిరంతర తనిఖీలతో పర్యవేక్షించాలని, అంగన్వాడి టీచర్లకు అవసరమైన శిక్షణ, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, పిల్లలకు వినూత్న పద్ధతులలో పాఠ్యాంశాలు బోధించే అంశం లో అంగన్వాడీ టీచర్లచే అవసరమైన యాక్టివిటీస్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్ గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని, గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు సూచించారు.అనంతరం బేటి బచావో బేటి పడావో కు సంబంధించిన హెల్ప్ లైన్ నంబర్లకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్):**

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, వైరా పట్టణంలో సీఎం సభాస్థలిలో చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభ వేదిక, వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్, బ్యారీకెటింగ్ ఏర్పాట్ల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పర్యటనలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు, వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పార్కింగ్ స్థలాలు, ప్రవేశం మార్గం, నిష్క్రమణ మార్గాల్లో ఏలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. డయాస్ పై ప్రోటోకాల్ లో తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు విస్తరణకు అనుమతించండి

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్):**

ఖమ్మం: ఉభయ జిల్లాలకు సంబంధించి పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో ఆయనతో భేటీ అయ్యారు. పలు గ్రామాలను అనుసంధానించే రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో.. చాలా ఇరుకుగా ఉందని, దీని విస్తరణ అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉందని ప్రస్తావించారు. రైల్వే కి సంబంధించిన స్థలాన్ని రోడ్డు విస్తరణకు కేటాయించాలని, ఇందుకోసం కేంద్ర రైల్వే మంత్రిని సంప్రదించి వివరిస్తానని తెలిపారు. ఇంకా..కోవిడ్ ఆపత్కాలంలో నిలిచిపోయిన, ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఆ సర్వీసులను పునరుద్ధరించాలని ఎంపీ కోరారు. మణుగూరు - ఖాజీపేట (వయా భద్రాచలం రోడ్), డోర్నకల్ - భద్రాచలం రోడ్, బెల్గాం - భద్రాచలం రోడ్, ఖాజీపేట - విజయవాడ, విజయవాడ - పెద్దపల్లి రైలు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని జీఎంను కోరారు. సికింద్రాబాద్ నుంచి భద్రాచలం రోడ్ రైలును మణుగూరు వరకు పొడిగించాలని జీఎంను కోరారు. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీప శ్రీనివాసనగర్ వద్ద అదనపు ట్రాక్ విస్తరణ పనులతో డ్రైయినేజీ వ్యవస్థ దెబ్బతిందని, ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మించాలని ఎంపీ రఘురాంరెడ్డి తెలిపారు. కొత్త రైల్వే లైన్ల కోసం ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం స్పందిస్తూ.. తప్పకుండా ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీకి హామీ ఇచ్చారు.

## గోదావరి జలాలను అన్ని ప్రాంతాలకు అందేలా కృషి చేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో గోదావరి జలాలను అన్ని ప్రాంతాలకు అందే విధంగా కృషి చేస్తాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు కృష్ణా జలాలు అనుసంధానం కావడం వలన లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయి. గోదావరి జలాలు కృష్ణా జలాలు అందటం రైతులకి ఒక వరం లాంటిది నేను ప్రజా ప్రతినిధిగా 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ ప్రాంత రైతులు ప్రజల కష్టాలు తెలుసు వారికి ఏ అవసరం వచ్చిన నేను వాటికి అనుకూలంగా పరిష్కరిస్తున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి సంవత్సరాలు పాటు రైతులు తీవ్రంగా నష్టపోయారు . సీతారామ ప్రాజెక్టుకు నిధులు ఖర్చు చేశారు. కానీ వారికి చుక్క నీరు కూడా అందలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కష్టాలు తెలుసుకొని సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ లను నిర్మించారు. స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న గోదావరి జలాలను రైతులకు అంకితం చేస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని సైతం అమలు చేసి చూపిస్తున్నాం. ఇది ప్రపంచ చరిత్రలో నిలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళుండి కళ్ళు లేని కబోదుల మాదిరిగా వ్యవహరిస్తున్నారు. మేము చేసే అభివృద్ధి పథకాలను చూసి నీళ్లు చల్లుకోండి లేకుంటే మేమే చల్లుతాం.

## శరవేగంగా థర్మల్ పవర్ స్టేషన్ విస్తరణకు ఎన్టీపీసీ అడుగులు

**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** 2032 నాటికి థర్మల్ పవర్ విద్యుత్తు గణనీయంగా తగ్గించడానికి ప్రణాళికలు రూపొందించిన ఎన్టీపీసీ తిరిగి పునర్ ఆలోచనలో పడింది. సాంప్రదాయ ఇంధన వనరులతో విద్యుత్పత్తి చేయడానికి నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని శరవేగంగా సోలార్ వాయు జల న్యూక్లియర్ పవర్ జనరేషన్ వైపు అడుగులు వేస్తున్న ఎన్టీపీసీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా థర్మల్ పవర్ స్టేషన్ విస్తరించడానికి నిర్ణయించు కుంది. కాలుష్యాన్ని తగ్గించడానికి క్రమంగా థర్మల్ పవర్ స్టేషన్లను 70 ఆ తర్వాత 50 శాతం పిఎల్ఎఫ్ తో నడిపించి మరో 25 ఏళ్లకు పూర్తిగా మూసి వేయడానికి దేశవ్యాప్తంగా అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరిస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడిప్పుడే థర్మల్ పవర్ స్టేషన్లను నిర్మించకుండా విద్యుత్ అవసరాలు తీర్చలేమని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఇంధన ప్రణాళికలో మళ్లీ మార్పులు చేసుకుంది. థర్మల్ పవర్ ఇప్పుడిప్పుడే తగ్గించడానికి అవకాశాలు లేవని గుర్తించింది. దీంతో థర్మల్ పవర్ కు మళ్ళీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎన్టిపిసి కూడా ముందడుగు వేస్తోంది. 2030 నాటికి 80 వేల మెగావాట్ల థర్మల్ పవర్ సామర్థ్యాన్ని జోడించాలనే భారతదేశ లక్ష్యానికి అనుగుణంగా, ఎన్టిపిసి లిమిటెడ్. బొగ్గు గనుల దగ్గర బ్రౌన్‌ఫీల్డ్ విస్తరణల ద్వారా 26 వేల మెగావాట్ల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని యోచిస్తోందని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌లను ప్రారంభించడం కంటే ప్రస్తుతం ఉన్న పిట్-హెడ్ బొగ్గు గనులకు కొత్త పవర్ ప్రాజెక్టులను జత చేయడం లేదా వాటిని ఈ గనులకు దగ్గరగా ఉంచడం ఖర్చుతో కూడుకున్నదని ఎన్టిపిసి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం, ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేయబడి, ఒక మెగావాట్‌కు ?10 నుండి ?11 కోట్ల వరకు ఉంటుందని, సుంకాలు కిలోవాట్-గంటకు ?3.5 మరియు ?5 మధ్య ఉంటుందని సింగ్ వివరించారు. ఈ ప్రాజెక్టులన్నీ నియంత్రిత వ్యయ-ప్లస్ ప్రాతిపదికన అభివృద్ధి చేయబడతాయి మరియు ఏదీ మర్చంట్ పవర్ ప్రాతిపదికన పనిచేయదు. ఎలారా సెక్యూరిటీస్‌లో వైస్ ప్రెసిడెంట్ మరియు పవర్ అనలిస్ట్ రూపేష్ సాంఖే, ఎన్టిపిసి యొక్క నియంత్రిత ఈక్విటీ బేస్ 26 గిగా వాట్ల థర్మల్ కెపాసిటీని జోడించడం ద్వారా వృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నారు. ఎన్ టి పి సి యొక్క విస్తరిస్తున్న పునరుత్పాదక ఇంధన పైప్‌లైన్ మరియు గ్రీన్ హైడ్రోజన్ మరియు పంప్డ్ హైడ్రో స్టోరేజ్‌లోకి వెంచర్లు భవిష్యత్తులో వృద్ధిని పెంచుతాయని ఆయన అన్నారు. పునరుత్పాదక శక్తికి భారతదేశం నిబద్ధతతో ఉన్నప్పటికీ మరియు 2030 నాటికి 50 వేల మెగావాట్ల పునరుత్పాదక సామర్థ్యాన్ని జోడించాలని యోచిస్తున్నప్పటికీ, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దేశానికి 2032 నాటికి 80 వేల మెగావాట్ల థర్మల్ పవర్ సామ ర్థ్యం అవసరం, ఇది ఏటా 7-8% పెరుగుతోంది. క్రిసిల్ రేటింగ్స్ లిమిటెడ్.. పునరుత్పాదక మూలాల యొక్క అడపాదడపా స్వభావం మరియు స్థిరమైన బేస్ లోడ్ ఆవశ్యకత కారణంగా దాదాపు మధ్య కాలానికి పెరుగుతున్న వార్షిక డిమాండ్‌లో దాదాపు సగభాగాన్ని తీర్చడానికి థర్మల్ పవర్ తప్పనిసరి అని హైలైట్ చేసింది. NTPC అనుకున్న 26 గిగా వాట్ల కంటే ఎక్కువ సామర్థ్యాలను కొనసాగిస్తే బ్రౌన్‌ఫీల్డ్‌ను కొనసాగించాలా లేదా గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులకు మార్చాలా అనే దానిపై నిర్ణయాలు సమీక్షించబడ తాయని సింగ్ పేర్కొన్నారు. ఈ సామర్థ్యంలో 9.5 వేల మెగావట్ల కోసం నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది, ప్రస్తుతం 8 వేల మెగావాట్ల పవర్ స్టేషన్ల నిర్మాణం టెండరింగ్ దశలో ఉంది మరియు మిగిలిన 8.5 వేల మెగావాట్ల వచ్చే మూడు నెలల్లో మంజూరు చేయబడుతుందని భావిస్తున్నారు. ఎన్ టి పి సి ప్రస్తుతం 76,134 MW స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది, ఇందులో హైడ్రో నుండి 2,925 సౌరశక్తి నుండి 2,906 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది.

## ఆదివాసి మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనం నందు ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమం సందర్భంగా భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియా బిలటి యూనిట్ మహిళలు చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన నాప్కెనులు తయారుచేసి మూడు నెలలకు ఒకసారి 50వేల చొప్పున జిసిసికి సరఫరా చేసి ఆర్థికంగా లబ్ధి పొంది జీవనోపాధి కల్పించుకుంటున్నారని, ఖాళీ సమయాలలో ప్రతి మనిషికి ఆరోగ్యానికి పనికివచ్చే మిల్లెట్ బిస్కెట్లు కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగి మరియు జొన్న జావా, ప్రతి సోమవారము ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తిను బండారాలు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు, కొర్రల తో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగిజావ ,జొన్న జావా శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఆరోగ్యాన్నిచ్చే తినుబండారాలు ఇంటిల్లిపాది తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవా లని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత,సమ్మక్క, మంగ వేణి, నాగ ప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపులు హక్కుల సాధనకై ఐకమత్యంతో పోరాడాలి

- ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 13 (అక్షరం న్యూస్):** మున్నూరుకాపులు హక్కుల సాధనకై ఐకమత్యంతో పోరాడాలనీ ముకాస రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ సాధించుకొన్నాం కాని కార్పొరేషన్ ఫండ్ రెండు వేల కోట్లు, ప్రతి జిల్లా కేంద్రంలో బాల బాలికల హాస్టల్ భవనం కొరకు రెండు ఏకరాల భూమి, భవన నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలు, ఫండ్ కోకాపేట ఆత్మ గౌరవ భవనం నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలు ఫండ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వంలో మున్నూరు కాపు జనాభా ప్రతి ప్రాధికన మున్నూరుకాపు వాటా 2 మంత్రి పదవులు, కార్పొరేషన్ 5 పదవులు, ఒక ఎంమ్మెల్సీ కోటాఇవ్వాలని తెలిపారు. తెలంగాణలో 60 లక్షలు మున్నూరు కాపులలో 10 లక్షలు ఉన్నామని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సమిష్టిగా మద్దతు తెలిపామని అన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే తెలంగాణ రాష్టవాప్తంగా, జిల్లా వాప్తంగా ప్రతి నియోజకవర్గములో రీలే నిరాహారధిక్ష లు చేస్తామని తెలిపారు. దీనిపై మున్నురుకాపు జిల్లా అధ్యక్షలు, రాష్ట కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామని పేర్కొన్నారు.

## ఎన్టిపిసిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగరవేసి జాతీయవాదాన్ని పెంపొందించాలని కోరుతూ ఎన్ టి పి సి సిఐఎస్ఎఫ్ జవాన్లు ర్యాలీ నిర్వహించారు. న, మంగళవారం స్థానిక పర్మనెంట్ టౌన్షిప్ లోని ధన్వంతరి ఆసుపత్రి నుండి మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు సిఐఎస్ఎఫ్ పోలీసులు జాతీయ జెండాను పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ అధికారులు జవాన్లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జనక్ ప్రసాద్‌కు రెండు రాష్ట్రాల కార్యదర్శి జన్మదిన శుభాకాంక్షలు



**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి ఐ ఎన్ టి యు సి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూసాల తిరుపతి మంగళవారం జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. జనక్ ప్రసాద్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వారికి కేక్ కట్ చేసి తినిపించారు అనంతరం స్వట్లు పంపిణీ చేశారు . రాష్ట్రవ్యాప్త కాంట్రాక్ట్ కార్మికులకు సంఘటిత అసంఘటిత కార్మికులకు మంచి వేతన సవరణ చేయాలని ఈ సందర్భంగా తిరుపతి కోరారు.

# రాజన్న సేవలో రాష్ట్ర రైస్ మిల్ అధ్యక్షులు పాడి గణపతిరెడ్డి







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 13 (అక్షరం న్యూస్):** పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర రైస్ మిల్లర్ల అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి మంగళవారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన గణపతి రెడ్డికి రైస్ మిల్లర్స్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణపతి రెడ్డి రాజరాజేశ్వర స్వామి కి ప్రీతికరమైన కోడెమొక్కు చెల్లించుకొని, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదనంతరం అర్చకులు వారికి నాగిరెడ్డి మండపంలో వేదొక్త ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాస్, తాటికొండ పవన్ కుమార్,పబ్బ నాగరాజు, చేపూరి శ్రీనివాస్, చికోటి అశోక్, మొకిలే శ్రీనివాస్, సురేష్, శ్రీధర్, రామచంద్రం,గరిపెల్లి ప్రభాకర్, బండ శ్రీనివాస్, ఎర్ర మణికంఠ, ప్రశాంత్ రెడ్డి, నగునూరి సాయి,చేపూరి మధుకర్, బంధం వెంకన్న, ద్రైత. కుమార్ తో పాటు రైస్ మిల్లర్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యలపై దయాకర్ రెడ్డిని కలిసిన పేరెంట్స్ కమిటీ



**ఖమ్మం /తల్లాడ ఆగస్ట్ 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని బొమ్మ కళాశాల నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాల సమస్యలపై పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల.వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డిని క్యాంప్ ఆఫీస్ నందు మంగళ వారం కలిశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ..పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్ లో వుంటున్నారని,విద్యార్థులకు నీటి సౌలభ్యం సరిగా లేదని సెన్టెక్స్ 2000 లీటర్ల వాటర్ ట్యాంకు అవసరం అని,అలాగే మెయిన్ గేట్ లేక విద్యార్థులు బయటకు వెళు తున్నారని, పైప్ లైన్ సరిగా లేక డ్రైనేజ్ ప్రాబ్లం వస్తుందని దయచేసి ఈ సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన దయాకర్ రెడ్డి తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని,వీటికి సంబంధించిన కోటేశన్, మేమరాండం ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ట్రెజరర్ మీసాల నాగేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి,సభ్యులు దార సురేష్ పాల్గొన్నారు.

# నల్ల వజ్రం జాతీయస్థాయి కీర్తి పురస్కారం అందుకున్న రమణయ్య




**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** జాతీయస్థాయి జానపద గాయకులు నృత్య కళాకారులు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు జీడికే ఓసిపి త్రీ లో ఈ పీ ఫిట్టర్ గా పనిచేస్తున్న కనకం రమణయ్య ఈనెల 10, 11 తేదీలలో తారా ఆర్ట్స్ అకాడమీ హైదరాబాదు వారు ఎన్టిపిసి లో నిర్వహించిన జాతీయస్థాయి కలోత్సవాలలో నల్ల వజ్రం జాతీయస్థాయి కీర్తి పురస్కార్ ను అందుకున్నారు. తార ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సంకె రాజేష్ ఏసీపీ ప్రతాప్ రాజు టీవీ సినీ నటులు లోహిత్ కుమార్ సాగర్ సినీ గాయకులు ప్రణయ్ కుమార్ అందజేశారు. కనకం రమణయ్య గత 30 సంవత్సరాలుగా కళా రంగంలో రాణిస్తూ ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో బహుమతులను అందుకున్నాడు. సింగరేణి జయంతి వేడుకలు రక్షణ నాటికలు ఆరోగ్యమే మహాభాగ్యము పర్యావరణ పరిరక్షణ టెలి ఫిల్ములు మొదలగు కార్యక్రమాలలో పాల్గొని కార్మికులను చైతన్యపరిచారు. కోల్ ఇండియా కల్చరల్ పోటీలలో మూడుసార్లు జానపద బృంద నృత్యంలో పాల్గొని బంగారు పతకాలను సాధించినాడు. గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షునిగా పనిచేస్తూ ప్రపంచ సంగీత దినోత్సవం వేడుకలు జానపద దినోత్సవ వేడుకలు నృత్య దినోత్సవం నా టక రంగ దినోత్సవం మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినాడు. తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నాలుగుసార్లు పౌరాణిక యక్షగాన శాస్త్రీయ జానపద కళోత్సవాలను ఘనంగా నిర్వహించి ఎంతోమంది ప్రతిభగల కళాకారులను అవార్డులతో సత్కరించినాడు. 2009వ సంవత్సరంలో మలేషియా తెలుగు సంఘం వారి పిలుపుమేరకు మలేషియాలో దీపావళి సంబరాలు అనే కార్యక్రమంలో కూడా పాల్గొని తన ప్రదర్శనలు ఇచ్చినాడు. కనకం రమణయ్య ఇన్ని సంవత్సరాలుగా చేస్తున్న కళాసేవను గుర్తించి తారా ఆర్ట్స్అకాడమీ వారు ఈ యొక్క అవార్డుతో సన్మానించినందులకు తారా ఆర్ట్స్అకాడమీ సెలక్షన్ కమిటీకి మరియు వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ గారికి కనకం రమణయ్య ధన్యవాదాలు తెలియజేసినారు. రమణయ్య కు ఈ పురస్కార్ రావడం పట్ల కళాకారులు సిరిపురం శ్రీనివాస్ మేకప్ అంజన్న బోడకుంట వెంకట్రాం నాగుల శ్రీనివాస్ గద్దల శశిభూషణ్ ఎల్ వెంకటేశ్వరరావు మొదలగువారితోపాటు సింగరేణి అధికారులు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు సేవలు అందించే అధికారులకు మంచి గుర్తింపు





- ముగ్గురు అధికారులకు ఘనంగా వీడ్కోలు
- ఆర్టిఓ రంగారావు

**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ టి ఓ రంగారావు అన్నారు. రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఇక్కడి నుండి బదిలీపై పాల్వంచ చెక్ పోస్టుకు వెళ్లిన భీమ్ సింగ్, అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఇక్కడి నుండి మంచిర్యాలకు బదిలీపై వెళ్లడంతో వారిని టి టి ఎస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే సంతోష్ రెడ్డి కి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆర్టీవో రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సరి అయిన సేవలు అందించి ప్రజల నుండి మంచి గుర్తింపు పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో టి టి ఎస్ కాలనీ జెడ్పి స్కూల్ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ నాయకులు భాను ప్రసాద్ ,ఏ బి సి రెడ్డి ,ఏ రాజేశం, అంజయ్య, కిషన్ రావు ,మేకల మల్లేశం ,దాడి శ్రీనివాస్ శ్రీనాథ్, వెంకటరెడ్డి, టీవీఎస్ రవి, జనార్దన్, జక్కం సత్యనారాయణ, సంజీవరెడ్డి, రఘు, శ్యామ్ ,పని కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు .

# మిషన్ భగీరథ మహిళా హెల్పర్తో ట్యాంక్ ఎలా కడిగిస్తారు?

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య



నాగర్ కర్నూల్ ఆగష్టు 13(అక్షరం న్యూస్): గగ్గలపల్లిలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న మిషన్ భగీరథ ఉద్యోగి(హెల్పర్) అయిన కావలి నాగయ్య అనారోగ్యంతో ఉండడం వలన హెల్పర్ నాగయ్య కూతురు కావలి భీమమ్మ పనిలోకి రావడంతో ఆమెను ఉద్దేశపూర్వకంగా ఒక మహిళా అని చూడకుండా ఆమెకు సెక్రటరీ ఆదేశాల మేరకు భీమమ్మను వాటర్ ట్యాంక్ లోకి దింపించి కడిగిస్తుండగా మెట్లు జారీ 20 ఫీట్లపై నుండి ట్యాంకులో పడి గర్భాశయానికి తీవ్రంగా దెబ్బతగిలింది. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా ఓ ఒక్క మిషన్ భగీరథ అధికారి కూడా వచ్చి పరామర్శించకపోవడమే కాకుండా డ్యూటీకి రావాలని వత్తిడి పెడుతుండగా ఇట్టి విషయం తెల్సుకొని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, పరామర్శించి మిషన్ భగీరథ అధికారులను మందలించారు.వాటర్ పర్యవేక్షణ చేయాల్సిన ఉద్యోగితో ట్యాంక్ ఎలా కడిగిస్తారని అడుగగా మాకు తెలిదంటూ నాగర్ కర్నూల్ డివిజన్ అధికారి శైలజ వచ్చి వివరాలు తెల్సుకోవడం జరిగింది.అదేవిధంగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గద్దం విజయ్ బాధితురాలుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సిపిఐ జిల్లా నాయకులు మర్యాద వెంకటయ్య,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడు శివ శంకర్, కపిలవాయి గోపిచారి లు పరామర్శించారు.

# అతి తక్కువ ప్రీమియంతో తపాలా ప్రమాద బీమా





- తపాలా బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలి
- వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ
- పెద్దోళ్ల పర్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామన్నగూడలో ఉచిత ప్రీమియం కట్టి పెద్ద మనసు చాటుకున్న దయాకర్

**వికారాబాద్, ఆగస్టు 13,(అక్షరం న్యూస్ ):** బ్యాంకింగ్ సేవలకు దీటుగా తపాలా శాఖ పనిచేస్తూ తపాలా శాఖ మరో ప్రయత్నంతో ముందుకు సాగుతుంది. పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు రకాల సేవలు తపాలా శాఖ అందిస్తుందని వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సురక్ష ఆజాది కాంటెస్ట్లో భాగంగా మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో తపాలా శాఖ ప్రమాద బీమా మేళ నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దోళ్ల పరమయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాకర్ గ్రామంలోని ప్రజలకు 112 మందికి ప్రమాద బీమా పాలసీ ప్రీమియం కట్టి పెద్ద మనసు చాటుకున్నారు. ప్రమాద బీమా ఉండడంతో కుటుంబానికి చేదోడుగా ఉంటుందని, రోడ్డు ప్రమాదాలు ఇతర ఘటనలో ఇంట్లో పెద్ద దిక్కు మృతి చెందినప్పుడు ఆ కుటుంబం రోడ్డున పడుతుంది, ఇది పేద మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుంది తపాలా బీమాకు తక్కువ ప్రీమియం చెల్లించి దాని ద్వారా లబ్ది పొందవచ్చు అనే ఉద్దేశంతో ప్రమాద బీమా ప్రీమియం కట్టినట్లు తెలిపారు. తపాలా ప్రమాద బీమా పాలసీలపై తపాల సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారని, అతి తక్కువ ప్రీమియంతో 10 నుంచి 15 లక్షల వరకు ప్రమాద బీమా పాలసీ పొందవచ్చని తెలిపారు. వికారాబాద్ పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎక్కువమంది బీమా పాలసీలు తీసుకునేలాచొరవ చూపుతున్నామని తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం పొందే వీలుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్బాలకృష్ణ, ఎంఓ బీరయ్య, పెద్దోళ్లపరమయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాకర్,స్థానిక తపాలా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాయి కుమార్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 13:** పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దొరగొల్ల మల్లేష్ (24) వరంగల్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దొరగొల్ల మ ల్లేష్ ఈ నెల 10వ తేదిన మద్యం తాగి ఇంటికి రావడంతో అతని భార్య అనూష మధ్యాహ్నం పూట మద్యం ఎందుకు తాగి వచ్చావని ఆడగడంతో క్షణికావేశానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన మల్లేష్ను చికిత్స నిమిత్తం వరంగల్లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మల్లేష్ నానమ్మ అయిలమ్మ తాజా మాజీ సర్పంచ్. మల్లేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి దొరగొల్ల యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## హైదరాబాద్కు తరలి వెళ్లిన ఎంఆర్పీఎస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 13:** సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని ఉద్యమాలు చేపట్టిన ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఢిల్లీ పర్యటనను విజయవంతం చేసుకొని మంగళవారం హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికేంద కు మండలంలోని ఎంఆర్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. అంతకు ముందు ఎంఆర్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరలి వెళ్లిన వారిలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు బైరపాక జయకర్, కొయ్యడ మ ల్లేష్, తాళ్లపల్లి వెంకటస్వామి, దర్శనాల రవి, బంద రవిందర్, బొల్లపల్లి కుమారస్వామి, చంద్రయ్య, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకురాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు రమ్య యాదవ్ తల్లి శకుంతల మృతి చెందగా మంగళవారం వారి కుటుంబాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించారు.. ఎన్టిపిసి సమీపంలోని నర్రా శాలపల్లి లోని ఆమె నివాసానికి వెళ్లి రమ్యా యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారదాసు మారుతి చెల్మలపల్లి శ్రీనివాస్ నూనె శరత్, బచ్చల రాములు, ఆవునూరి వెంకటేష్, పర్లపెల్లి బాపు, కనకయ్య ,సురేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.